
# కథా-వ్యథా

**రాధాకృష్ణ**




ఒరిగి శారద ముఖంలోకి చూశాడు ప్రకాశరావు. ఆ ముఖంలో ఎంతమార్పు! అందంగా నవనవలాడుతూ వుండే ఆమె ముఖంలోని సౌందర్యం హరించుకుపోయింది. మెరుపుల్లా మిరిమిట్లు గొలిపే ఆమె కళ్ళల్లో కాంతి కూడా ఆపనేచేసింది. సంస్కారంలేని జుట్టు ముఖంమీద చిందర వందరగా పడివుంది. ముఖంమీది స్వేదబిందువులు తళతళా మెరుస్తున్నాయి ఆమె అనారోగ్యానికి చిహ్నంగా.

ప్రకాశరావు బాధగా కళ్ళుమూసుకున్నాడు. పెళ్ళయిన మూడు సంవత్సరాలకిగాని తను తన భార్యసౌందర్యాన్నీ, సుగుణాన్నీ, తనంటే ఆమెకు వున్న ప్రేమనీతెలుసుకోలేకపోయాడు. తెలుసుకున్న తరవాత అంతవరకూ ఆమెపట్ల చూపించిన విర్లక్ష్యభావానికి పశ్చాత్తాపపడ్డాడు. ఇకపై ఆమెను సుఖపెట్టాలని తీర్మానించుకున్నాడు. తమ జీవితం స్వర్గమయం చేసుకోవచ్చునని ఆశించాడు.

అయితే అతని ఆశలెంత అడియాసలో వేలెత్తి చూపించింది విధి. ఆపారాలలోంచి బయటపడ్డ వారి జీవితంలో మరో పెద్ద కష్టాన్ని ఇరికించింది. వారిద్దరూ కష్టపడుతూంటే చూస్తూ వూరుకుంది.

ప్రకాశరావు కుర్చీలో చేరపడ్డాడు. ఆలోచించసాగాడు. ఆలోచిస్తున్నకొద్దీ అతని మనసు వికలంకాసాగింది. తను చేసిన తప్పు భూతద్దంలోలాగా కనుపించసాగింది. అసలు తను ఆమెను వివాహం చేసుకోకపోయినా ఆమెకు నేడీ దుస్థితి పట్టివుండేది కాదేమో....

ప్రకాశరావుకూ శారదకూ జరిగిన వివాహం బలవంతపు పెళ్ళి అని చెప్పవచ్చునేమో. ప్రకాశరావు సంపన్న కుటుంబంలో జన్మించాడు. కాలేజీలో చదువుతూవుండగా ఓబీదపిల్లని ప్రేమించాడు. వంశమర్యాదలూ కుటుంబ గౌరవాలూ అని చాలామంది ధనవంతులు ప్రాకులాడేట్టే ప్రకాశరావు తలిదండ్రులు కూడా ప్రాకులాడారు. మరణశయ్యమీదనున్న తండ్రి ఆ పిల్లని వివాహం చేసుకోనని వాగ్దానం అతనిదగ్గర తీసుకుని మరీ కన్నుమూశాడు. ప్రకాశరావు చేసిన వాగ్దానానికి కట్టుబడి ప్రేమను త్యాగం చేశాడు – లేదా ఓ అభాగ్యురాలి జీవిత సౌధాన్ని కూలద్రోశాడు. ఆ తరవాత వంశగౌరవం నిలబెట్టే మరో సంబంధాన్ని పెట్టుకొచ్చి అతనికి ముడిపెట్టారు పెద్దలనిపించుకునేవాళ్ళు. జీవితమంటే నిర్లిప్తత ఏర్పడిన అతను వారి ఆజ్ఞను మౌనంగా శిరసావహించాడు – శారద అతని జీవిత భాగస్వామి అయింది.

శారదను ద్వేషించేంతటి చెడ్డగుణాలు గానీ, అందవిహీనతగానీ ఆమెలో లేకపోయినా ఆమెను చూసినప్పుడల్లా తన సుఖాన్ని దోచుకున్న నీచురాలిగా కనుపించేదామె. ఆమెను మనసారా ద్వేషించడం అలవాటు చేసుకున్నాడు. ఆమె తనకోసం, తన ప్రేమకోసం ఎంతప్రయత్నించినా ఆమెకు మాత్రం తనేమాత్రం దగ్గరకు రాకుండా జాగ్రత్తపడ్డాడు.

ఆమెను బాధపెట్టడానికి కూడా ప్రయత్నించాడు. ఆమెను తీవ్రమైన మానసిక వ్యధలకు గురిచేసి తను గురుతర బాధ్యతను నిర్వర్తించినట్టు సంతృప్తి పడ్డాడు.

తన ప్రవర్తనను తలుచుకున్నకొద్దీ మనసులోని బాధఎక్కువవుతోంది ప్రకాశరావుకు. ఏ తప్పూ చెయ్యని అమాయకురాలిని, తననే దైవంగా నమ్ముకున్న ఉత్తమురాలిని తను నిర్దాక్షిణ్యంగా శిక్షించాడు. భగవంతుడు తనకామాత్రం విచక్షణా జ్ఞానాన్నివ్వనందుకు బాధపడ్డాడతను.

శారద పడుకున్న పక్కకేసిచూశాడు. కొద్ది మాసాలక్రితం ఇదే ప్రక్కమీద తను స్మృతిలేకుండా పడివున్నాడు. తనను కష్టపెట్టి తీవ్రమైన మానసిక వ్యధకు గురిచేసిన తన భర్తకు శారద తను ఈనాడు ఆమెకు చేస్తున్నట్టే సపర్యలు చేస్తూవుంది. అయితే ఇద్దరి పరిస్థితుల లోనూ ఎంతో వ్యత్యాసంవుంది. ఆమె ఆనాడు సేవచేసింది తనను ఎంతమాత్రం ప్రేమించని, తన జీవితాన్ని నాశనం చెయ్యడానికి పూనుకున్న, భర్తఅనబడే ఒక్క అర్హత తప్ప మరేమీ లేని వ్యక్తికి. ఈనాడు తను సేవచేస్తున్నది తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమిస్తున్న తన భార్యకు.

టైఫాయిడ్ జ్వరం పడిలేచి ఆరోగ్యవంతుడైన తరవాత ప్రకాశరావు తనకు జ్వరం వచ్చినందుకు ఎంతగానో ఆనందించాడు. నిజంగా తనకే జ్వరంరాకపోతే శారదపై తనకు ప్రేమకలిగేందుకే అవకాశంలేకుండా పోయేదేమో. వివాహం అయిన తరవాత ఆ గర్భశ్రీమంతుల బిడ్డఅయిన ఆమెకు తనే విధమైన సుఖాన్ని అందియ్యకపోయినా ఆమెను తనే విధంగా న్యూనత పరచినా తనంటే ఆమెకున్న ప్రేమ ఏ మాత్రం సడలలేదన్న సంగతి ఆ సందర్భంలోనే తెలుసుకోగలిగాడు. తన ప్రాణం రక్షించడానికి ఆమె ప్రాణాన్ని కూడా లెక్కయ్యకుండా అహోరాత్రులూ తనకు చె పరిచర్యలు చేస్తూన్న ఆ స్త్రీమూర్తిలోని గొప్పదనాన్ని కనిపెట్టగలిగాడు. ఆమెను హింసించిన తనలోని పశుత్వాన్ని తెలుసుకుని బాధపడగలిగాడు. తను కోలుకున్న తరవాత ఆమె సుఖంకోసం తను ఏం చెయ్యవలసినా చేయాలీ అని నిర్ణయం చేసుకోగలిగాడు....

కానీ అతను నిజంగా ఆమె జీవితాన్ని సుఖమయం చెయ్యలేకపోయాడు. అతను మంచం దిగిన కొద్ది నెలలకే శారద మంచాన్నెక్కింది. ఆమెకు తిరిగి స్వస్థత చిక్కుతుందీ అన్న ఆశలోనే నెలల తరబడి ఆనందంగా గడపగలిగాడు. కానీ తను ఆశించినట్టు ఆమె ఆరోగ్యం చక్కబడటంలేదు. ఆమె పరిస్థితి రోజురోజుకీ క్షీణిస్తోంది. ఇందుకు కారణం?....

గడియారంకొట్టిన గంటలు విని వులిక్కిపడి మేల్కొన్నాడు ప్రకాశరావు నిద్రలాంటి అవస్థలోంచి. టేబులుమీంచి మందును తీశాడు. శారదను లేపాడు నెమ్మదిగా. శారద కళ్ళుతెరచింది. అతను నోటికందించిన మందును తాగివేసింది. కాంతి విహీనమైన తన కళ్ళతో అతని కళ్ళకేసి చూసింది. ఎండిన ఆమె పెదవులపై ఒక మానహాసం కనుపించి అంతర్ధానమొందింది. ఏదో చెప్పబోతున్నట్టు నోరు విప్పబోయింది. సత్తువచాలక గాబోలు ఆ ప్రయత్నం విరమించుకుంది. కళ్ళు మూతలుపడ్డాయి. తిరిగి నిద్రలో పడిపోయిందామె.

డాక్టరు చెప్పింది శ్రద్ధగా విన్నాడు ప్రకాశరావు. శారదకు టి. బి. ముదిరింది. డాక్టరు చికిత్స మొదలుపెట్టినప్పుడు ఆరంభదశలోనే వున్నా ఇవాళ అదిబాగా ముదిరింది. ఇందుకు కారణం ఆమె మానసికంగా బాధపడడం కావచ్చు. ఏదైనా శానిటోరియంలోచేరి స్తేమంచిది. బంధువులంతా ఆమెదగ్గర వుండటం ఆమెకు బహూశా ఆనందాన్ని కలుగించొచ్చు.

డాక్టరు చెప్పిన ఈ విషయాలు విని ప్రకాశరావు ప్రాన్పడిపోయాడు. శారద

## వ్యాపారంలో జబ్బులు

జర్మనీలో కంపెనీల్లోను; పరిశ్రమాగారాల్లోను పనిచేసే ఉద్యోగులు తరచు తలనొప్పితో బాధపడి ఎగవేస్తూ వుంటారు. దీనికి 'మానసిక విచారమే' కారణమని డూసెల్ డార్ఫ్‌లోని ఒక మనస్తత్వ శాస్త్రవేత్త నిర్ణయించాడు.

ఒక వస్త్రాల మిల్లులో పనిచేసే స్త్రీ కార్మికుల వెనక సూపర్వాయిజర్లు నిలబడి చూస్తుంటే వారికి తలనొప్పివచ్చేదట. వారు తప్పుకోగానే వాళ్ళకు మళ్ళీ సంతోషంగా వుండేదట.

క్రిస్మస్, కొత్తసంవత్సరం రద్దీలో పోస్టుఆఫీసు సిబ్బంది గైరుహాజరుకారు. కారణం: పని ఎక్కువవనికాదు. "మీరందరూ ఆఫీసులో వుండడం పనిచెయ్యడం ముఖ్యం. అనేకమందికి మీ అవసరం ఉంటుంది అని. అధికారులు చెప్పడమే దీనికి కారణం.

పనిలో జోక్యం పెట్టుకోక, పనివాని బాగోగులు స్వయంగాచూసి, మెచ్చుకొనే యజమానివుండే కంపెనీలో పనివాళ్ళకి తరుచు ఏ జబ్బూ చెయ్యదు. ఎవరూ ఎగవెయ్యరు.

కేవలం మనసులో దేన్నిగురించో ఆలోచిస్తూ వ్యాధిని ముదరబెట్టుకుందా? అంతగా బాధపడడానికి ఆమెను ఎదుర్కొనే సమస్యలేమిటి? సమస్యా-పరిష్కారం అయిపోయింది కదా!

మర్నాడు తల్లికీ శారద తలిదండ్రులకూ తంతియిచ్చి పిలిపించాడు. రెండు రోజులలో ఇల్లంతా చుట్టాలతో నిండిపోయింది. ఒక్కొక్కళ్ళూ తీవ్రంగా నిట్టూర్పులూ నిందావాక్యాలూ వదులుతూ ఇల్లంతా సందడి చేసేస్తున్నారు. వాళ్ళందరి రాకవల్లా ఆమెకు అంతకు క్రితము వున్న మానసిక శాంతి కూడా పోయిందేమోనని భయపడ్డాడు అతను.

మరో రెండ్రోజులలో ఆమెను పక్కవూరిలోని శానిటోరియంలో చేర్పించాడు. శారద రోజుకు రెండు మూడుసార్లు తప్పితే అసలు కన్నువిప్పి చూడడం లేదు. ఆమె శరీరం మరింత శుష్కించింది. ముఖంలోవున్న కాస్త కాంతి కూడా మటుమాయమైంది. శారదను ఆ స్థితిలో చూసేసరికి భయంవేసింది ప్రకాశరావుకు. బావురుమని ఏడుదామనిపించింది తన దుస్థితిని తలుచుకునేసరికి.

పక్కవూరిలో శానిటోరియంలో చేర్పించడంవల్లా, తనకు వూళ్ళో చూచుకోవలసిన పనులు అనేకం వుండడంవల్లా, ముఖ్యంగా శారద నా పరిస్థితిలో చూస్తూ వుండిపోలేనందునా రోజూ ఎప్పుడో ఒకసారి మాత్రం అక్కడికి వెళ్ళి ఆమెనుచూసి కొంతసేపుండి ఇంటికి వచ్చేస్తున్నాడు ప్రకాశరావు.

ఆరోజు ఆఫీసుకు వెళ్ళాడు. కాని ఆఫీసులో కూచోలేకపోయాడు. తన స్వంత కంపెనీ, తనే అధికారి. తనక్కడ కూచోవాలన్న ఆంక్ష ఏమీలేదు గనక వెంటనే తిరిగి ఇంటికి వచ్చేశాడు.

మనసు బావులేక కాలక్షేపానికిబీరువాలోంచి చేతికందిన పుస్తకాన్నొదాన్ని బైటికిలాగి చదవసాగాడు. పుస్తకం ఆరంభంలోనే కధానాయికకు టి. బి. వ్యాధి. పుస్తకంపేరు చూశాడు. 'సేనోటు డెత్'. చదవక చదవక ఇలాంటి పుస్తకాన్నే చదవాలా అనుపించింది. కానీ చదవకుండా వుండలేక పోయాడు. టి. బి. వ్యాధిని గురించిన కధకావడంతో అతనిలో కుతూహలాన్ని కలిగించింది. కధాగమనం చాలా బాగుంది.

కధానాయికకు టి. బి. వ్యాధివస్తుంది. నాయకుడు ఆమెను తనలాగే శానిటోరియంలో చేర్పిస్తాడు. ఆమె పరిస్థితి రోజురోజుకూ మెరుగవుతూవుంటుంది. స్వస్థత చేకూరుతూ వుంటుంది. అంతలో విపరీతమైన సంఘటన: నాయకుడిని మరో యువతితో చూసిన ఆమె అపార్థం చేసుకుంటుంది. ఆవేశపడుతుంది. తగ్గుముఖం పడుతున్న ఆమెరోగం తిరగబెడుతుంది. ముదిరిపోతుంది డాక్టర్లు ఆమెకు మానసికానందం కావాలంటారు. ఆమెను ఇంటికి తీసుకొస్తాడు నాయకుడు. చుట్టుపక్కలవారందరూ రోగిష్టిదైనఆమెనూ, ఆమెతో వుంటున్నందుకు అతన్నీ వెలివేస్తారు. దూరంగా వుంచుతారు. నాయకుడు మాత్రం ఆమెను అత్యంత ఆనందంగా వుంచడానికి ప్రయత్నిస్తాడు. ఆమెకో నిజంగానేకొత్తసత్తువవస్తుంది-ఉత్సాహంగా కనుపిస్తుంది. నాయకుడు ఆమెను డాక్టరుకు చూపిస్తాడు. డాక్టరు ఆమెను చూసి పెదవి విరుస్తాడు. ఆమె వ్యాధి చివరిదశలో వుందనీ ఆమె జీవితం రోజులలో వుందనీ తెలియజేస్తాడు. నాయకుడు హతాశుడవుతాడు-ఆమె కొద్దిరోజులలో మరణిస్తుంది.

నవల ముగించేసరికి అతని ఒళ్ళంతా చెమటలుపట్టాయి. పుస్తకాన్ని మూసి టేబులుమీద విసిరివేశాడు. 'సేనోటు డెత్' అన్న ఆ పుస్తకం పేరు అతన్ని వెక్కిరిస్తున్నట్టుగా కనుపించింది. అలాంటి పుస్తకాన్ని చదివి మనసు పాడుచేసుకున్నందుకు బాధపడ్డాడు ప్రకాశరావు ఆ రచయిత్రి టి. బి. ని మహా భయంకరంగా వర్ణించింది. టి. బి. రోగము, పేరు చెపితేనే హడలిపోయేంత ఇదిగా కధాగమనాన్ని కళ్ళకు కట్టినట్టు తీసుకువచ్చింది. ఆమెకు నిజంగా ఈ రోగంతో కొంత పరిచయం వుండి వుండాలనుకున్నాడు ప్రకాశరావు. లేకపోతే ఆమె ఊహించి రాసినట్టయితే ఆమె నిజంగా గొప్ప రచయిత్రి అయి వుండాలనిపించింది.

హఠాత్తుగా అతనిలో ఆలోచన వచ్చింది. పుస్తకంలో నాయికలా తనను

## దస్తూరి

పోస్టాఫీసులో కిటికీదగ్గర కూర్చొని ఉత్తరం రాసుకొంటున్న అమ్మాయి దగ్గరకు ఓ పెద్దమనిషి వచ్చి "అమ్మాయి! ఈ కార్డుమీద కాస్త అడ్రసురాసి పెట్టు" అన్నాడు. రాసింది. 'కాస్త ఉత్తరంకూడా రాయమ్మా' అన్నాడు. రాసి "ఇంకేమైనా చెయ్యాలా?" అని అడిగింది.

"దస్తూరీ బాగా లేనందుకు క్షమించండి" అని కూడా రాయమ్మా" అన్నాడు.



కూడా శారద అపార్థం చేసుకుని బాధ పడుతూ తన వ్యాధిని ముదరబెట్టుకుంటోందా? కానీ అలాంటిదానికి అవకాశంలేదే. తనెప్పుడూ ఎవరికేసీ కన్నెత్తికూడా చూడలేదే. ఆ విషయంలో అయివుండకపోయినా మరే విషయంలోనయినా ఆమె అపార్థం చేసుకుని వుండవచ్చు లేదా ఏదో మనసులో పెట్టుకుని బాధపడుతూవుండి వుండవచ్చు. తను అదేమిటో తెలుసుకోవాలి.

లేచినుంచుని టైము చూసుకున్నాడు. పన్నెండు అయింది అర్థరాత్రి అయినా సరేఅని కిందికి వచ్చాడు. బయట హోరున వాన కురుస్తోంది. అలా ఎంత సేపునుంచీ కురుస్తోందో ఆలోచనలో పడ్డ తను గమనించనేలేదు. అయినా అతను లెక్కచెయ్య దలుచుకోలేదు. కారును బయటకుతీశాడు. కారు రోడ్డెక్కింది.

శరవేగంతో పోతున్నకారు కీచుమని శబ్దంచేస్తూ ఆగింది. రోడ్డుమీదనుంచి వుధృతంగా పోతోంది వాగు. వంతెన కనబడటమేలేదు. ఒంతెనతప్పి క్రిందున్న కాలవలోకి కారుదొర్లడం జరిగితే ఆ పైన ఏం జరుగుతుందో వూహించడం పెద్ద కష్టంకాదు. వర్షంధోరణి తగ్గలేదు. తగ్గేటట్టుకూడాలేదు. కారు హెడ్‌లైట్ల కాంతిలో అంతకంతకూ మరింత వుధృతంగా మారుతున్న వాగునీరు భయంకరంగా మెరుస్తోంది. కారుమీద పడుతున్న చినుకులు చెవులు చిల్లులు పడేంత గట్టిగా శబ్దంచేస్తున్నాయి. విండ్‌షీల్డ్ మీద పడుతున్న చినుకులను వైపర్ వింతగా తుడుస్తోంది. ప్రకాశరావు కేం చెయ్యాలో తోచలేదు. వెనక్కి తిరిగి వెళ్ళిపోదామా అనుకున్నాడు. కానీ అంతటి భయంకరమైన వాతావరణంలో కూడా అతనికి ఏదో అందం కనిపించింది. తిరిగి ఇంటికి వెళ్ళేకన్నా తెల్లవారిందాకావుండి ఆ వాతావరణపు అందాన్ని ఆస్వాదించ దలుచుకున్నాడు. మళ్ళీ తనకు అలాంటి అవకాశం రాకపోవచ్చు.

కారు లైట్లనుఆర్పేసి వైపర్ని నిలిపేసి స్టీరింగుకు ఆనుకుని బయటకు చూస్తూ కూర్చున్నాడు. ఉన్నట్టుండి వో మెరుపు మెరుస్తోంది ఆ మెరుపు కాంతిలో చుట్టూవున్న వాతావరణమంతా ఒక్కక్షణం కనుపించిమాయమౌతోంది. అటుపైన వాగురొద, వానరొద వినబడడంతప్పితే ఏమీ కనబడటంలేదు. అలాగే ఆలోచిస్తూ వుండిపోయాడు.

ఎండ మొహంమీద పడేసరికి మెలుకువవచ్చింది ప్రకాశరావుకు. స్టీరింగు మీంచిలేచి నిటారుగా కూచున్నాడు.


మా ఖాతాదారులకు, అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**Sree Saradhi Banian Stores**

Prop : Kollipara Pradhasaradhimanikya Rao Satyanarayana



*WHOLE SALE BANIAN MERCHANTS*

(ప్రొప్రయిటర్స్) ; ఫోన్ (నివాసం) నెం : 7576

**శ్రీ సారధి బనియన్ స్టోర్సు**

వస్త్రలత షాపు నెం: 161 : : విజయవాడ-1

న్యూషరాక్, రాకెట్, హటారి, ఇంగ్లీషు, జపాను, కింగ్‌పెట్సు, స్ట్రాంగ్‌మెన్ స్నోవైట్, లండన్, గొరెల్లా, కలాహుజరి మొదలగు కంపెనీల బనియనులు డ్రాయర్సు వర్తకులకు సరసమైన ధరలకు సరఫరా చేయు ఏకైక సంస్థ

**మొనాపలి స్టాకిస్ట్సు**

తిరుపూరు (తమిళనాడు): ఒరిజనల్ నిటింగ్ కంపెనీ, చింతామణి నిటింగ్ కంపెనీ, మోహన్ నిటింగ్ కంపెనీ, వేలుమణి నిటింగ్ కంపెనీ, కలా హుజైరిస్, డన్‌లప్ హుజైరి మాన్యు ఫాక్చరర్స్, పనామా హుజైరి

వల్లపరంభం (కేరళ): ఆషా హుజైరీ ఫ్యాక్టరీ

సుమారు అయిదుగంటలసేపు తనా భంగిమలో నిద్రపోయాడన్నమాట. వళ్ళంతా నెప్పులుగావుంది. వాగు ఉధృతం తగ్గింది. వంతెన కనబడుతోంది. కారు స్టార్టుచేసి పోనివ్వబోయాడు. కానీ అతనికి కనుపించిన ఓ దృశ్యం అతన్ని కొయ్యబారేట్టు చేసింది. దూరంగా కొండమీద ఒకమ్మాయి నుంచునివుంది. ఆ అమ్మాయి కట్టుకున్న చీర సరిగ్గా టైఫాయిడ్‌నుంచి కోలుకున్న తరవాత శారదకుకొని ఇచ్చిన చీరలాగేవుంది. ఆమె అటువైపుకు తిరిగివుంది. కానీ ఆకారమంతా శారదలాగేవుంది. తన అనుమానానికి అంతలోనే అతనికి నవ్వు వచ్చింది. అక్కడిశారద ఇక్కడికెలా వస్తుంది–అని. కారును స్టార్టు చెయ్యబోయాడు ఆమెకేసేచూస్తూ. అంతలో ఆమె వెనక్కుతిరిగింది. అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. ఆమె ముమ్మూర్తులా శారదే. ఇదెలా సాధ్యం అయినా ఆమె శారదకాదని అనడానికి వీలులేదు. ఆమె చాలా దూరంగా వుంది కానీ ఆమె శారదే ననడానికి సందేహంలేదు. ఒకవేళ శారదను పోలిన మరొక అమ్మాయా? సందేహ నివృత్తి చేసుకుందామని కారుదిగాడు.

ఆమె హఠాత్తుగా అతనికేసిచూసి నవ్వింది. ఆమె శారదే సందేహంలేదు కానీ ఇక్కడికెలా వచ్చింది? అయోమయం పరిస్థితిలో ఆమె కేసి నడవసాగాడు. ఆమె మరొకసారినవ్వి కొండ అవతలి భాగానికి దిగసాగింది.

'శారదా' అని అరిచాడు ఒక్కసారి గట్టిగా ఆ కొండ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది. ఆమె మాత్రం మరి వెనక్కితిరిగి చూడలేదు. ప్రకాశరావు ఆమెకేసి బిగ్గరగా అరుచుకుంటూ పరుగెత్తసాగాడు. ఆమె మౌనంగా కొండ దిగిపోతోంది. కొద్దిక్షణాలలో ఆమె అటుపక్కకి దిగిపోయింది. ఆమె ఆకారం ఇప్పుడతనికి కనుపించడంలేదు. ప్రకాశరావు మరింత బిగ్గరగా 'శారదా' అని అరుస్తూ ఆ కొండకేసిపరుగెత్తసాగాడు. కొంతసేపటికి కొండ పైభాగానికి చేరుకోగలిగాడు. కొండ పైకెక్కి చూశాడు. శారదగానీ మరే స్త్రీ గానీ అక్కడలేదు. ఆశ్చర్యంగా కొండ అవతలివైపు దిగాడు. 'శారదా' అన్న ఆ పిలుపుతో ఆ ప్రదేశమంతా మార్మోగిపోతోంది. పిచ్చివాడిలా పరుగెత్తుతూ ఆ ప్రాంతమంతా కలయజూశాడు. ఎవరూ కనుపించలేదు. తీవ్రంగా గాలించి అక్కడ ఎవరూ వుండివుండడానికి వీలులేదని నిర్ధారణ చేసుకున్నాడు. అయితే తనకు కనుపించింది శారద కాకపోయినా కనీసం ఆ స్త్రీ అయినా కనుపించాలే. నిరాశతో తిరిగి కొండపైకి వచ్చాడు. అక్కడినుంచి చుట్టూ చూశాడు. గలగల పారుతున్న సెలఏరు దానికివతలగా ఆపుజేసివున్న తనకారు, దూరాన కొండలూ చెట్లూ ఇవితప్పితే మరీ మీ దృగ్గోచరం కాలేదు. కాళ్ళీడ్చుకుంటూ కొండదిగి వచ్చాడు. తను చూసిన ఆ స్త్రీ ఏమయింది అన్నప్రశ్న అతన్ని తీవ్రంగా వేధించసాగింది. ఒకవేళ తనుచూసినదంతా భ్రమా?

కారులో కూర్చుని నెమ్మదిగా పోనిచ్చాడు. కారు మరో అరగంటలో శానిటోరియంను చేరుకుంది. శారదవుండే చోటుకేసి నడవసాగాడు నెమ్మదిగా. తమ కాటేజి పక్కనుంచి ఏవో ఏడుపులు వినిపిస్తున్నాయి. ఎవరో పోయి వుంటారు అనుకున్నాడు నిర్లిప్తంగా. ఆ ప్రాంతానికి చేరువవుతున్న కొద్దీ ఏడుపులు ఎక్కువకాసాగాయి. ఆ మరుక్షణంలో శారదవున్న కాటేజీని చేరుకున్నాడు. అక్కడిదృశ్యం అతన్ని కొయ్యబారిపోయేట్టుచేసింది. శారద తల్లి గుండెలవిసిపోయేటట్టు ఏడుస్తోంది. ఆమెతండ్రి కళ్ళవెంట నీరు కారుస్తున్నాడు మౌనంగా. జరిగిన విషయాన్ని క్షణంలో అవగతం చేసుకోగలిగాడు. అతని హృదయం క్షణకాలం స్పందించడం మానివేసినట్టయింది. 'శారదా' అని కేకవేశాడు భయంకరంగా.

గబగబా ఆమెవుండే గదిలోకి పరుగెత్తాడు. మంచంమీదవున్న ఆమె శరీరంపై తెల్లటి ముసుగు; అతని కళ్ళవెంట కన్నీటి వెల్లువలు కాలువలై కారసాగాయి. మంచాన్ని సమీపించి ముసుగును తీసివేశాడు. శారదముఖం ప్రశాంతంగావుంది. ముఖంలో చెప్పలేని కాంతి, ఒక విధమైన సంతృప్తి కనబడుతున్నాయి. వున్నట్టుండి ప్రకాశరావు వులిక్కిపడ్డాడు.

శారద కట్టుకునివున్న చీరకేసి చూశాడు. అదే చీర టైఫాయిడ్ జ్వరంనుంచి తనుకోలుకున్న కొత్తలో తను ఆమెకు కొనిచ్చిన చీర. అతని శరీరం గగుర్పొడిచింది. ఒకవేళ తను వుదయం అక్కడ చూసినది ....

ప్రకాశరావు గిరుక్కున వెనక్కి తిరిగాడు.


## డాక్టరు డి. కనకారావు

సెక్సు స్పెషలిస్టు

**దాంపత్య జీవితంలో అశాంతియా?**

నపుంసకత్వము, శుక్లనష్టము, సంతానహీనత, స్త్రీల బుతువ్యాధులు, మధుమేహము, సుఖవ్యాధులతో బాధపడుతున్నారా? వెంటనే మాతో సంప్రదించండి.

మీ పూర్తి అడ్రసు వ్రాసి 20 పైసల కవరు జతపరచండి.

**నవజీవన చికిత్సాలయం**

శేషాద్రిశాస్త్రి వీధి, ఏలూరురోడ్డు గవర్నర్‌పేట,

విజయవాడ – 2.

వెనక డాక్టర్ నుంచునివున్నాడు.

"డాక్టర్ శారద ఎప్పుడు మరణించింది" అన్నాడు ప్రకాశరావు ఆత్రంగా.

"నిన్నరాత్రి"

నిన్నరాత్రి !

"ఆత్మహత్యా ?"

డాక్టర్ ముఖంలో ఆశ్చర్యం ప్రస్ఫుటంగా కనుపించింది.

"మీకెలా తెలుసు''

"నిజంగా ఆత్మహత్యా? డాక్టర్ చెప్పండి. ప్లీజ్!'' అన్నాడు ప్రకాశరావు ఉద్వేగంతో.

"మరే! అది ఆపలేక పోయినందుకు నేనెంతో చింతిస్తున్నాను. మిస్టర్ ప్రకాశ్! మేమెవ్వరం ఊహించలేకపోయాం. ఆమె ఈ ఆత్మహత్యా ప్రయత్నంలో చాలా కాలంగా వుండివుండాలి. ఇక్కడ ఆమెకు స్లీపింగ్ పిల్స్ అన్నీ దొరకడానికి అవకాశం లేదు. అంచేత ఆమె వాటిని ముందే దగ్గర పెట్టుకుని వుండి వుండాలి. నిన్నంతా ఆమె చాలా హుషారుగా కనుపించారు. అందరితోనూ ఎంతో కులాసాగా మాట్లాడారు. లేచి నడవగలిగారు. అర్ధరాత్రి ఇలా చేస్తారని మేమెవ్వరం....''

డాక్టర్ ఇంకా ఏదో చెప్పుకుపోతూనే వున్నాడు. అవేవీ ప్రకాశరావు చెవిలో పడడం లేదు. అతను నెమ్మదిగా గుమ్మంకేసి నడవసాగాడు.




"ప్రకాశరావుగారూ''

డాక్టరు పిలుపువిని ఆగి వెనక్కి తిరిగాడు.

"నిన్న మధ్యాహ్నం నాకీ ఉత్తరాన్ని ఇచ్చి మీకు ఇవాళ ఉదయం ఇమ్మని చెప్పారు ఆవిడ. ఇలావుత్తరం నాచేత ఇప్పించడంలోని భావాన్ని గ్రహించగలిగినా అనుమానించి ఉత్తరాన్ని చదివినా నేనీ దుర్ఘటనను ఆపగలిగేవాడినేమో" అన్నాడు డాక్టర్ ఉత్తరాన్ని అందిస్తూ. అతని గొంతులో బాధ ధ్వనించింది.

ప్రకాశరావు ఆ ఉత్తరాన్ని అందుకున్నాడు. ఉత్తరంపైన తన పేరు రాసివుంది అతికించికూడావుంది. ఉత్తరాన్ని జేబులో పెట్టుకుని బయటకు వచ్చాడు.

* * *

శారద గతించి ఏడురోజులు దాటింది. ఈ పదిరోజులు ప్రకాశరావు తల్లి బలవంతంమీద తప్పితే మనస్ఫూర్తిగా ఏపూటా భోంచెయ్యలేదు. అతనికి కళ్ళుమూసుకున్నా తెరిచినా శారద స్వరూపమేకనిపిస్తోంది. ఆమెకు తనే ఏదో పెద్ద అన్యాయం చేసినట్టు బాధపడసాగాడు. ఆమె మనసులో ఏదోబాధ పెట్టుకుని ఆత్యహత్య చేసుకుంది. ఇందుకు తను ప్రత్యక్షంగానో పరోక్షంగానో కారణం కావచ్చును. ఈ పదిరోజులలో అతనికంటివెంట నీరుకార్చని క్షణం లేదు.

మంచంమీద పడుకుని పైకిచూస్తున్నాడు ప్రకాశరావు. ఛట్టున అతనికి ఆనాడు డాక్టరిచ్చిన ఉత్తరం సంగతి గుర్తుకొచ్చింది. ఇన్నాళ్ళూ తనకా ఉత్తరం సంగతీ జ్ఞాపకం లేదు. శారద ఆత్మహత్యకు కారణం బహుశా అందులో వుండవచ్చునేమో.

ఛట్టునలేచి దానికోసం ఎతికాడు_ దొరికింది ఆత్రంగా దాన్నిచింపి చదవసాగాడు.

# విషబిందువులు

ఇచ్చిన హృదయాన్ని,
ఎలా వాపసు తీసుకోను ?
గతించిన కాలవాహినిని :
ఎలా వెనుకకు మళ్ళించను ?
వలపులతో నిర్మించుకొన్న,
తీయని తలపులసౌధాన్ని,
చిలిపినవ్వులతో పలకరించిన,
చెలిమిని_ఎలా విస్మరించను ?
సముద్రంలో కలిసిపోయిన ;
స్రోతస్వినిని ఎలా వేరుచేయను ?
నిన్నే దృష్టిలో నిల్పుకొన్న ;
కన్నులనెలా మోసగించను ?
జీవితమే నీవని యెంచుకొన్న ;
చిత్తాన్ని ఎలా తుత్తినియలుచేయను?
స్వీకరించిన హృదయాన్ని ;
లోకానికి జడిసి విసరకు,
నా కోరికల కోరకాల ;
నీ కాలిక్రిందవేసి నలపకు.
ఆశలతో బ్రతికేనాలో ;
అగ్నిజ్వాలలరేపకు.
అమృత భాండంలాంటి జీవితంలో ;
వ్యధల విషబిందువుల చిలకకు.

__నెల్లుట్ల వేంకటేశ్వరరావు

★

## విచిత్ర మరణ శాసనం

కాన్రాడ్ కాన్‌జెన్ అమెరికాలో రంగస్థల నటుడుగా పెద్ద పేరు పొందాడు. తన 78 వ ఏట కూడా యాక్టర్లను సిఫారసుచేసే ఏజంటు ఆలాన్ బ్రాక్‌ను తరుచు కలుసుకొనేవాడు. అతినీటుగా వుండేవాడు. జోళ్లు ఎప్పుడూ స్వయంగా పాలిష్ చేసుకొనేవాడు. అవి మిల మిల మెరిసేవి.

"జోడు బాగుండకపోతే నటుని బ్రతుకే బాగుండదు. అది బాగుంటేనే అతనికి ధైర్యం,విశ్వాసమూ కలుగుతాయి" అనేవాడు. మధ్యాహ్నం ఒక రొట్టెముక్క యాపిల్ మాత్రమే తినేవాడు,

పనిదొరికేదాకా తిరిగి తర్వాత కనిపించకుండా పోయేరకంమనిషి కాదు. 'యాన్ ఎనిమీ ఆఫ్ ది పీపుల్' అనే నాటకంలో (1937 ఫిబ్రవరి 15) వేషం వేసి సెభాష్ అనిపించుకొన్నాడు.

1890 లో చనిపోయాడు. అప్పటికి అతని జేబులో 11 డాలర్లు మాత్రం వున్నాయి. "యాక్టర్స్ ఫండ్" కు తన సంపాదన 2, 26, 890 డాలర్లు (సుమారు 17 లక్షలు) చెందాలని ఈ మొత్తం కోరిన నటునకు ఫండు యిచ్చే చీటీతో న్యూయార్క్‌లోని ఒక పెద్ద జోళ్ళ కంపెనీలో సాలుకు రెండుజతల జోళ్ళు కొనుక్కోవాలని వ్రాశాడు.

ఇప్పటికే సాలుకు 300 మంది నటులు ఈ వీలునామా పేరుచెప్పి కొత్త పాదరక్షలు తెచ్చుకుంటూ వున్నారు.

"దైవసమానులైన మీకు నమస్కారములు.

నేను రాయబోయే ఈ నిజం మీకు ఎలాంటి విఘాతాన్ని కలిగిస్తుందో వూహించుకోగలను. కాని అది చూడ డానికి నేను వుండనుకదా. మోసగత్తెగా మరణించడం ఇష్టంలేక మీకిబాధను కలిగించడానికి సాహసిస్తున్నాను.

నేనూ మీలాగే వివాహం ముందు మరొకర్ని ప్రేమించాను. నాకూ మీతో జరిగిన వివాహం బలవంతపు వివాహమే ఎటొచ్చీ వివాహమైన తరవాత మీరు మీ విముఖతని విముఖతగానే చూపగలరు. నేనుమాత్రం నా విముఖతని సుముఖతగా చూపిస్తూ నటించసాగాను. మీరు నన్ను ద్వేషించినంతకాలం నాలో ఎట్టి విధమైన బాధాలేదు. మీ జీవిత భాగస్వామి నయిపోయాను గనక, నాకు మరేత్రోవా లేదుగనకా మిమ్మల్ని ప్రేమిస్తున్నట్టు నటించవలసి వచ్చింది.

కానీ మీరు నన్ను నిజంగా నే ప్రేమించడం మొదలుపెట్టారు కాని నా మనసులో మార్పురాలేదు. నన్ను మీరు ద్వేషించేటప్పుడు మిమ్మల్ని ప్రేమిస్తున్నట్టు తెలివిగా నటించే నేను మీరు నన్ను నిజంగా ప్రేమించమొదలుపెట్టేసరికి నా నటనను కొనసాగించలేకపోయాను. నిజంగానే మిమ్మల్ని ప్రేమించడానికి ప్రయత్నించాను. కానీ ఎందుకో నా ప్రయత్నంలో చెరగని గతస్మృతులు కారణం కావచ్చు.

అప్పటినుండే ప్రారంభమైంది నిజమైన మానసికవ్యథ. అంతవరకూ మీరు నన్ను బాహ్యంగా ఎన్నివిధాలైన బాధలుపెట్టినా మానసికంగా నేను ఎన్నడూ బాధపడలేదు. మీలో మార్పు వచ్చిన తరవాత మీరు వుచ్ఛరించే ప్రతి ప్రేమపూరితమైన వాక్యమూ నామనసును దహించసాగింది.

కానీ విచిత్రం నాకీ వ్యాధివచ్చింది బ్రతుకుమీద ఆశపోయింది. నాలో నిజంగా పరిణామం ఏర్పడింది. మిమ్మల్ని నిజంగా ప్రేమించసాగాను. ఎన్నోసార్లు ఆమాట మీతో చెబుదామనుకున్నాను. కాని మొదటినించీ మిమ్మల్ని ఎంతగానో ప్రేమిస్తున్నానన్న అభిప్రాయంతోవున్న మీకు నాలో మార్పు వచ్చిందని ఎలా చెప్పగలను? మౌనంగా వుండిపోయాను.

నా జీవిత చరమదశ ఆరంభం అయింది. నాకెలాగూ మరణం ఆసన్నమవుతోంది. రేపు తీరవలసిన సమస్యని ఇవాళే తీర్చేస్తున్నాను.

ఇదంతా తెలిసికూడా నన్ను మనస్ఫూర్తిగా క్షమించమని అర్థించడానికి ధైర్యం చేస్తున్నాను. కాని ఒకటి మాత్రం నిజం. ఈ అవసానదశలో నేను మిమ్మల్ని ప్రగాఢంగా ప్రేమిస్తున్నాను. కాని ఏంలాభం నాలో ఈమార్పు కలిగేసరికి నాలోని జీవనజ్యోతి ఆరిపోవడానికి సిద్ధపడుతోంది. ఈజన్మకు నేను నోచుకున్న దింతేనన్నమాట.

ఒక్కసారి మీరు మనసారా నన్ను క్షమించానని అనగలిగితే ఎక్కడవున్నా నా ఆత్మకు శాంతి వుంటుంది.

మీ పాదపద్మములకు చివరిసారిగానైనా అభివాదం చెయ్యడానికి నోచుకోలేని.

అభాగ్యురాలు
మీ
శారద

మ్రాన్పడిన ప్రకాశరావు చేతిలోని ఉత్తరం గాలికి రెపరెపలాడింది. ★